మార్పు కోసం...
# మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

విలేకరులు కావలెను

హైదరాబాద్, అమరావతి కేంద్రాలుగా నడుపబడుతున్న
మరో ఉదయం
(అక్రిడేషన్ కలిగి ఉన్న)
తెలుగు దినపత్రికకు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లలోని అన్ని జిల్లాలకు ఇన్చార్జులు, నియోజకవర్గం మండలాలకు విలేకరులు కావలెను

మరిన్ని వివరాలకు సంపాదించండి
సెల్:9154842842

ప్రచురణ : హైదరాబాద్, ఖమ్మం, అమరావతి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి/ చీఫ్ ఎడిటర్ : జి. శ్రీధర్ /సంపుటి :5 సంచిక 194 02 మంగళవారం, జనవరి 2023 పేజీలు: 4/వెల రూ5/-

# ఫార్మాసిటీని ప్రత్యేక క్లస్టర్‌గా అభివృద్ధి

## అనుకూలంగా ఉండేలా స్ట్రీమ్‌లైన్ చేస్తున్నాం

## ఎల్బీ నగర్ నుంచి శంషాబాద్‌కు మెట్రో పొడిగింపు

## ఎంజిబిఎస్ నుంచి పాతబస్తీ మీదుగా శంషాబాద్‌కు లైన్

## జర్నలిస్టుల సమస్యలకు త్వరలో పరిష్కారం

## అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జనవరి1(మరో ఉదయం):**

వచ్చే ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగుల వేస్తోంది. ఓ వైపు ఇండియాకూటమిని బలోపేతం చేస్తూనే..స్వతంత్రంగా ప్రభుత్వం ఏర్పాటు చేసేలా సీట్లు సాధించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటోంది. ఈ క్రమంలో లోక్‌సభ ఎన్నికల్లో ఎన్ని సీట్లలో స్వతంత్రంగా పోటీ చేయాలనే అంశంపై కాంగ్రెస్ వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. సుమారు 290 సీట్లలో పోటీ చేయాలని నిర్ణయించినట్టు పార్టీ వర్గాల సమాచారం. రెండ్రోజుల పాటు డిసెంబర్ 29-30 తేదీల్లో జరిగిన అలయెన్స్ కమిటీ సమావేశంలో ఈ మేరకు ఏకాభిప్రాయానికి వచ్చినట్టు చెబుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్ని సీట్లలో స్వతంత్రంగా పోటీ చేయాలనే అంశంపై కాంగ్రెస్ వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. సుమారు 290 సీట్లలో పోటీ చేయాలని నిర్ణయించినట్టు పార్టీ వర్గాల సమాచారం. రెండ్రోజుల పాటు డిసెంబర్ 29-30 తేదీల్లో జరిగిన అలయెన్స్ కమిటీ సమావేశంలో ఈ మేరకు ఏకాభిప్రాయానికి వచ్చినట్టు చెబుతున్నారు. కూటమి వ్యూహాలను రూపొందించేందుకు ఏర్పాటైన అలయెన్స్ కమిటీ ఇందుకు సంబంధించిన సమగ్ర నివేదికను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు సమర్పించనుంది. దీనికి ముందుగా, జనవరి 4న ఆయన ఒక కీలక సమావేశాన్ని ఖర్గే ఏర్పాటు చేయబోతున్నారు. సీట్ల పంపకాల ఏర్పాట్లను ఖరారు చేసేందుకు అన్ని రాష్ట్రాల పార్టీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలతో ఆయన ఈ సమావేశంలో చర్చించనున్నారు. కాగా, దేశవ్యాప్తంగా తమ భాగస్వామ్య పార్టీల నుంచి 85 లోక్‌సభ సీట్లను కాంగ్రెస్ పార్టీ కోరే అవకాశం ఉందని కూడా తెలుస్తోంది. పార్టీ అంతర్గత చర్చలు అనంతరం భాగస్వామ్య పార్టీలతో సీట్ల పంపకాల ఒప్పందాన్ని స్థిరపరచేందుకు తదుపరి సంప్రదింపులు జరుపనుంది. తద్వారా కూటమి భాగస్వామ్య పార్టీలను మరింత బలపడేలా చేస్తూనే గరిష్టంగా ఎన్నికల గెలుపు అవకాశాలను మరింత పెంచుకోవాలని కాంగ్రెస్ ఆలోచనగా ఉన్నట్టు తెలుస్తోంది. అయితే సీట్ల పంపకాల అంశంలో గందరగోళం నెలకొందన్న వార్తలను నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సిపి) ఎంపి సుప్రియా సూలే సోమవారం కొట్టిపారే శారు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, ఎన్సిపి అధ్యక్షుడు శరద్ పవార్, శివసేన (యుబిటి) నేత ఉద్ధవ్ థాకరేల మధ్య గతేడాది డిసెంబర్‌లో జరిగిన సమావేశంలో .. సీట్ల పంపంకంలోని అన్ని విషయాలపై స్పష్టత వచ్చిందని అన్నారు. ఈ విషయంలో ఎలాంటి గందరగోళం లేదని స్పష్టం చేశారు. ఈ అంశంపై మరో 8-10 రోజుల్లో అధికారికంగా ప్రకటన వెలువడుతుందని అన్నారు. పొత్తులో ఉన్నందున సీట్ల పంపిణీ ఫార్ములాలో హెచ్చు తగ్గులు వస్తుంటాయని చెప్పుకొచ్చారు. డా. అంబేద్కర్ మనవడు, మాజీ ఎంపి ప్రకాష్ అంబేద్కర్ ఇండియా ఫోరంలో కీలక పాత్ర పోషిస్తారని మీడియా ప్రశ్నకు సమాధాన మిచ్చారు. ఇకపోతే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఓటమే లక్ష్యంగా ఏర్పాటైన ఇండియా బ్లాక్‌లో తొలి కీలక పరిణామం చోటుచేసుకోనుంది. కూటమిలో కీలక బాధ్యతలను బీహార్ సీఎం, జేడీయూ చీఫ్ నితీష్ కుమర్‌కు అప్పగించనున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆసక్తికరంగా కొద్ది రోజుల క్రితం వరకూ కూటమి తీరుపై అసంతృప్తితో ఉన్నట్టు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో నితీష్ కుమార్‌ను కూటమి కన్వీనర్‌గా చేసే విషయాన్ని కాంగ్రెస్ సీరియస్‌గా పరిశీలిస్తోంది. ఇది జనతా దళ్ (యూనైటెడ్) చిరకాల డిమాండ్‌గా కూడా ఉంది. నితీష్‌కు కూటమి కన్వీనర్ పగ్గాలు అప్పగించేందుకు కాంగ్రెస్ పార్టీ ఆయనతో సంప్రదింపులను ముమ్మరం చేసినట్టు తెలుస్తోంది. కుల ఆధారిత లెక్కలు, రిజర్వేషన్ అంశాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లే ముందు కాంగ్రెస్ తమను ముందుగా సంప్రదించ లేదని నితీష్ ఇటీవల ఆ పార్టీపై గుర్రుమన్నారు.జేడీయూలో ఎలాంటి చీలకలకు ఆస్కారం లేకుండా నితీష్ కుమార్ ఇటీవల వేగంగా పావులు కదిపారు. పార్టీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో జేడీయూ అధ్యక్ష పదవికి లలన్ సింగ్ రాజీనామా చేయడం, ఆ వెంటనే జేడీయూ చీఫ్ పగ్గాలు నితీష్ చేపట్టడం చకచకా జరిగిపోయాయి. కీలకమైన లోక్‌సభ ఎన్నికలు తరుముకొస్తు?న్న వేళ పార్టీ దిగ్గజమైన నితీష్‌కుమార్ అధ్యక్ష పగ్గాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ పార్టీ ప్రముఖులు నిశ్చితాభిప్రాయం వ్యక్తం చేశారు. అదీగాకుండా, లలన్ సింగ్ పనితీరు, నితీష్‌ను కీలకవ్యక్తిగా ఫోకస్ చేసే విషయంలో ఇండియా కూటమి నేతలతో సరైన రీతిలో ఆయన వ్యవహరించకపోవడంపై కూడా ఆ పార్టీ నేతలు అసంతృప్తితో ఉన్నారు. బీహార్‌లోని అధికార కూటమిలో భాగస్వామిగా ఉన్న ఆర్జేడీకి లలన్ సింగ్ దగ్గరవుతున్నారనే సంకేతాలు కూడా వెలువడ్డాయి. ఈ క్రమంలో లలన్ సింగ్ రాజీనామా చేయడం, పార్టీ చీఫ్ పగ్గాలు నితీష్ దక్కించుకోవడం ద్వారా పార్టీపై తనకున్న పట్టును నితీష్ మరోసారి నిరూపించుకున్నారు.

# పారిశుద్ధ్య కార్మికులతో కలసి కెటిఆర్ భోజనం



**హైదరాబాద్,జనవరి1(మరో ఉదయం):**

నూతన సంవత్సర వేడుకలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ పారిశుద్ధ్య కార్మికులతో సమావేశం నిర్వహించారు. వారితో కాసేపు ముచ్చటించిన కేటీఆర్.. అనంతరం కలిసి భోజనం చేశారు. కార్మికులతో సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఇక కేటీఆర్‌ను పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# వెనుకబడిన కులాలను జగన్ ప్రోత్సహిస్తుంటే తట్టుకోలేకపోతున్నారు

నేడు ఒక బీసీ ఆడకూతురి కార్యాలయంపై మీ శ్రేణులు ఏకంగా దాడులు చేశాయి

మంత్రి రజని ఆఫీసుపై టీడీపీ-జనసేన శ్రేణులు దాడి చేశాయంటూ వైసీపీ నేతల ఫైర్

చంద్రబాబు బీసీలపై అహంకార ధోరణిని మార్చుకోవాలన్న బొత్స



ఏపీ మంత్రి విడదల రజని కార్యాలయంపై టీడీపీ, జనసేన కార్యకర్తలు దాడులు చేశారంటూ వైసీపీ నేతలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ టీడీపీ అధినేత చంద్రబాబుపై మండిపడ్డారు. చంద్రబాబూ... బీసీలపై మీ అహంకార ధోరణిని ఇకనైనా మార్చుకోండి అంటూ ధ్వజమెత్తారు. "సమస్య చెప్పుకుని సాయం అర్థించడానికి వచ్చిన బీసీ కులాల ప్రతినిధులను ఉద్దేశించి గతంలో "తోకలు కత్తిరిస్తా" అన్నారు. బీసీలు జడ్జిలుగా పనికిరారని సుప్రీంకోర్టుకు లేఖలు రాశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉండాలని మా ప్రభుత్వం నిర్ణయించింది... కానీ అవి అమలు కాకుండా కోర్టుల్లో కేసులు వేశారు. బీసీ బిడ్డల చదువు అటకెక్కించి... వారికి కత్తెరలు, ఇస్త్రీ పెట్టెలు ఇచ్చి గొప్పలు చెప్పుకున్నారు. ఐదేళ్లలో ఒక్క బీసీని కూడా రాజ్యసభకు పంపలేదు" అంటూ విమర్శలు చేశారు. "నేడు ఒక బీసీ ఆడకూతురి కార్యాలయంపై మీ శ్రేణులు ఏకంగా దాడులు చేశాయి... చరిత్రలో ఏనాడూ రాజకీయ ప్రాధాన్యత లభించని కులాలను గుర్తించి జగన్ గారు ప్రోత్సహిస్తుంటే తట్టుకోలేకపోతున్నారా?" అంటూ బొత్స ప్రశ్నించారు.

# 17న మా అబ్బాయి పెళ్లి

## వైఎస్ షర్మిల



**హైదరాబాద్,జనవరి1(మరో ఉదయం):**

ఫిబ్రవరి 17న తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి వివాహం జరగనున్నట్లు వైఎస్ షర్మిల వెల్లడించారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. అట్లూరి ప్రియతో రాజారెడ్డికి వివాహం జరగనున్నట్లు తెలిపారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. నా కుమారుడు రాజారెడ్డికి అట్లూరి ప్రియతో జనవరి 18న నిశ్చితార్థ వేడుక నిర్వహించనున్నాం. ఫిబ్రవరి 17న వివాహం జరగనున్న సంగతి మీతో పంచు కోవడం ఆనందంగా ఉంది. మంగళవారం మేము కుటుంబ సమేతంగా కాబోయే వధూవరులతో కలిసి ఇడుపుల పాయలోని వైఎస్ఆర్ ఘాట్‌ని సందర్శిస్తాం. తొలి ఆహ్వాన పత్రికను అక్కడ ఉంచి నాన్న ఆశీస్సులు తీసుకుంటాం అని షర్మిల పేర్కొన్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో విజయం లక్ష్యంగా కాంగ్రెస్ పావులు

## వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న అగ్రనేతలు

## సొంతంగా మెజార్టీ సాధించే సీట్ల గెలుపుపై కసరత్తు

## నితీశ్‌కు ఇండియా కూటమి కన్వీనర్ పదవి అప్పగించే ఛాన్స్

## సీట్ల పంపకాల్లో గందరగోళం లేదన్న ఎన్సీపి నేత సుప్రియా సూలె

2లో

**న్యూఢిల్లీ,జనవరి1(మరో ఉదయం):**

# కాంగ్రెస్‌లో కాక

**న్యూఢిల్లీ : జనవరి1(మరో ఉదయం)**



కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కేవలం ఓ సాధారణ ఎంపీ మాత్రమేనని, ఆయన స్థాయికి మించి మీడియా హైలైట్ చేయరాదని సీనియర్ కాంగ్రెస్ నేత, మధ్యప్రదేశ్ మాజీ సీఎం దిగ్విజయ్ సింగ్ సోదరుడు లక్ష్మణ్ సింగ్ (%ఝుఎంప్త్రఝఅ ాఊఅస్త్రష్ట%) అన్నారు. గుణలోని కాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడుతూ లక్ష్మణ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభలో రాహుల్ ప్రకటన చేసే సమయంలో టీవీలో ఆయన ముఖాన్ని తక్కువ సేపు చూపిస్తున్నారని ప్రశ్నించగా, రాహుల్ గాంధీ కేవలం ఓ ఎంపీ, ఆయన పార్టీ అధ్యక్షుడు కాదు, కార్యకర్త అని లక్ష్మణ్ సింగ్ అన్నారు.రాహుల్ గాంధీ గురించి చెప్పేందుకు ఏమీ లేదు..ఆయనను మీడియా, తామూ హైలైట్ చేయాల్సిన పని లేదని వ్యాఖ్యానించారు. రాహుల్ కేవలం ఎంపీ మాత్రమేనని, ఆయన మిగిలిన పార్టీ ఎంపీలతో సమానమని పేర్కొన్నారు. పుట్టుకతోనే ఏ ఒక్కరూ ప్రముఖులు కాబోరని, వారి పనితీరుతోనే అందలం ఎక్కాలని చెప్పారు. రాహుల్ గాంధీని అంతటి బడా నేతగా పరిగణించవద్దని ఐదు సార్లు ఎంపీగా, మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన లక్ష్మణ్ సింగ్ పేర్కొన్నారు. తన వ్యాఖ్యలపై వివరణ కోరినప్పుడు తాను కేవలం పార్టీ కార్యకర్తనేనని స్వయంగా రాహుల్ గాంధీ చెప్పుకున్నారని గుర్తుచేశారు.తామంతా పార్టీ కార్యకర్తలమేనని అన్నారు. లక్ష్మణ్ సింగ్ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో పెను దుమారం రేపుతున్నాయి. పార్టీ అగ్రనాయకత్వానికి లక్ష్మణ్ సింగ్ వ్యాఖ్యలు మింగుడుపడటం లేదు. మరోవైపు సోదరుడి వ్యాఖ్యలపై దిగ్విజయ్ సింగ్ ఎలా రియాక్టవుతారనేది ఆసక్తికరంగా మారింది. కాగా, లక్ష్మణ్ సింగ్ వ్యాఖ్యలపై బీజేపీ స్పందించింది. ఎప్పటివరకూ తాము కుటుంబ దుకాణంలా పార్టీని నడిపించాలని కాంగ్రెస్ నేతలు పునరాలోచించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని గతంలో కాంగ్రెస్‌లో పనిచేసిన బీజేపీ నేత హెహజాద్ పూనావాలా అన్నారు.

మార్పు కోసం... మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

# సంపాదకీయం

## 'బడు 'ద్ధాయులకు బుద్ధి చెప్పే పని !

తెలంగాణలో కొత్త సంవత్సరం కొత్త ఉత్సాహాన్ని తీసుకుని వచ్చేలా సిఎం రేంవత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఒక్కో నిర్ణయం తీసుకుంటోంది. అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ నేతలు మాత్రం భుజాలు తుడుముకుంటున్నారు. తమ బండారం బయటపడి, అప్పుల వ్యవహారం తెరపైకి రావడంతో ఎదురుదాడి కార్యక్రమాలతో వస్తున్నారు. అన్నం ఉడికిందా లేదా అన్నదానికి ఒక్క మెతుకు పట్టుకుని చూస్తారు. అలాగే రేంవత్ రెడ్డి కూడా తన ప్రతిభను చూపిస్తున్నారు. ప్రజల పక్షాన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఆరు గ్యారెంటీల అమలకు చర్యలు తీసుకుంటూనే...బిఆర్ఎస్ అధికారంలో ఉండగా తీసుకున్న తిరోగమన చర్యలను సరిదిద్దే క్రమంలో అడుగులు వేస్తున్నారు. ప్రధానంగా బడిలేని ఊరు ఉండకూడదని...మూసేసిన పాఠశాలలను తెరిపించాలని ఇచ్చిన ఆదేశం..తెలంగాణ చరిత్రలో ఓ విప్లవాత్మకమైన నిర్ణయంగా చూడాలి.

అంటే బదుద్దాయులకు బుద్ది చెప్పేలా..చెంప చెళ్లుమనిపించేలా చర్యలకు ఆదేశించారు. అలాగే మెగా డిఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టుల భర్తీకి ఆదేశించారు. ఇదొక్కటి చాలు..ప్రభుత్వ చిత్తశుద్దికి.. ఇకపోతే ఈ చర్యతో గత ప్రభుత్వం ఎంతటి దారుణానికి ఒడిగట్టిందో కూడా తెలుసుకోవచ్చు. కార్పోరేట్ స్కూళ్లకు మేలు చేసేలా ప్రభుత్వ స్కూళ్లను మూసేసారు. డిఎస్సీ నిర్వహించకుండా నిరుద్యోగులు పొట్ట కొట్టారు. ఈ నిజాలు బయటకు వస్తుండడంతో కవిత, కెటిఆర్, హరీష్ రావు, కడియం శ్రీహరి, జగదీశ్ రెడ్డిలు మెల్లగా సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. స్కూళ్లను తెరిపించడంతో పాటు, టీచర్ల నియామకాల కోసం చర్యలు తీసుకోవడం పేదలకు ఎంతో లబ్దిచేకూర్చే నిర్ణయంగా చూడాలి. టీచర్ల బదిలీల విషయంలో కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగా అక్రమాలకు పాల్పడింది తెలిసిందే. టీచర్లు రోడ్డెక్కినా పట్టించు కోకుండా దారుణంగా ఇబ్బందులకు గురిచేశారు. ఇకపోతే మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఖాళీల భర్తీ చేపట్టాలని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. దీంతో వేలాదిమంది నిరుద్యోగులకు ఇది మేలుచేసే చర్య కానుంది. ఇందుకు ప్రభుత్వాన్ని అభినందించాల్సిందే. ఈ మేరకు 'మెగా డీఎస్సీ' నిర్వహణపై విద్యాశాఖ అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. ఈ సారి డీఎస్సీ నిర్వహణ సజావుగా జరిగేలా న్యాయపరమైన సలహాలు తీసుకొని ముందుకు సాగాలని అధికారులు భావిస్తున్నారు. ఫిబ్రవరి లేదా మార్చిలో లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వీలుంది. ఆ లోగా డీఎస్సీ నిర్వహించాలంటే అన్ని రకాలుగా సన్నద్ధం కావాలని... ఎలాంటి ఆటంకాలు లేకుండా న్యాయపరమైన సలహాలు తీసుకోవాలని భావిస్తున్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్‌ను కొనసాగించి... పోస్టులు, గడువు పెంచి కొనసాగించే అవకాశాన్నీ అధికారులు పరిశీలిస్తు న్నారు. గత ప్రభుత్వం మొత్తం 5,089 పోస్టుల భర్తీకి డీఎస్సీ నిర్వహణకు నోటిఫికేషన్ జారీచేయగా.. ఇందులో స్కూల్ అసిస్టెంట్ 1,739, భాషా పండిట్లు 611, వ్యాయామ ఉపాధ్యా యులు 164, సెకండరీ గ్రేడ్ టీచర్ 2,575 పోస్టులను ఖాళీలుగా చూపారు. గతేడాది ఆగస్టు వరకు ఆ పోస్టులు లెక్కతేలాయి. టెట్ ఉత్తీర్ణులైన వారికే పదోన్నతులు కల్పించా లనే నిబంధన దృష్ట్యా ఇప్పటికే ఉపాధ్యాయులకు పదోన్నతుల పక్రియ నిలిచిపోయింది. ప్రస్తుతం సర్వీసు లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నిర్వహించి పదోన్నతులు ఇవ్వడం ద్వారా మరో 9 వేల వరకు ఖాళీలు తేలే వీలుంది. వీటన్నిటినీ డీఎస్సీలో చేర్చాలని అధికారులు తెలిపారు. వచ్చే మార్చి నుంచి ఉపాధ్యాయుల పదవీ విరమణలో ఖాళీ అయ్యే పోస్టులనూ కలపాల్సి ఉంటుంది. ఈ లెక్కన 19 వేల నుంచి 20 వేల వరకు ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ జారీచేయాల్సి ఉంటుందని అధికారులు లెక్కలు వేస్తున్నారు. డీఎస్సీ నిర్వహణకు అవసర మైన కసరత్తు వారం నుంచి 15 రోజుల్లో పూర్తిచేసి సీఎంకు నివేదించాలని విద్యాశాఖ

సన్నాహాలు చేస్తోంది. నివేదిక అందిన తర్వాత మరోసారి ముఖ్యమంత్రితో సమావేశమయ్యాక డీఎస్సీ నిర్వహణ తేదీలపై స్పష్టత వచ్చే వీలుంది. ముందుగా ఉపాధ్యాయ పదోన్నతుల కోసం టెట్‌ని విధిగా నిర్వహించాల్సి ఉంటుంది. టెట్ నిర్వహణలో జాప్యం ఉంటే పదోన్నతుల ద్వారా ఏర్పడే ఖాళీలను ముందే గుర్తించి, వాటినీ కలిపి డీఎస్సీ నిర్వహించే అవకాశాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. వచ్చే ఏడాది జూన్ లో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి ఉపాధ్యాయ ఖాళీల భర్తీ పూర్తయితే విద్యార్థులకు ప్రయోజనం కలిగే అవకాశం ఉంటుంది. ఉపాధ్యాయ పదోన్నతులు పూర్తయితే మరో 8,500 వరకు ఖాళీలు ఏర్పడతాయని విద్యాశాఖ అంచనా వేస్తోంది. అయితే కోర్టు కేసులతో ఆగిపోయిన ఉపాధ్యాయ పదోన్నతు లకు, డీఎస్సీకి ముడిపెడితే నియామకాలు మరింత ఆలస్యంకావచ్చు. దీనిపై అధికారులు నిర్ణయం తీసుకో వాల్సి ఉంది. గత సెప్టెంబరులో ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్‌కు 1.72 లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. ఈసారి వారి సంఖ్య మరింత పెరిగే వీలుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 9,370 ఉపాధ్యాయ ఖాళీలను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయాల్సి ఉందని గత జులైలో మంత్రివర్గ ఉపసం ఘానికి విద్యాశాఖ ఆయా గణాంకాలు సమర్పించింది. అందుకు భిన్నంగా 5,089 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో 4,281 పోస్టులకు కోత పడినట్లయింది. మంజూరైన ఉపాధ్యాయ పోస్టులు 1,22,386 కాగా.. ప్రస్తుతం 1,03,343 మంది పనిచేస్తున్నారు. అంటే 19,043 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిల్లో స్కూల్ అసిస్టెంట్‌లో 70 శాతం, హెడ్‌మాస్టర్ పోస్టులను పదోన్నతుల ద్వారానే భర్తీ చేయాల్సి ఉంటుంది. గత నోటిఫికేషన్ సమయంలోనే పదోన్నతుల ద్వారా 1947 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, 2162 ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మరో 5,870 స్కూల్ అసిస్టెంట్ ఖాళీలు కలిపి మొత్తం 9,979 భర్తీ చేస్తామని సర్కారు స్పష్టంచేసింది. నోటిఫికేషన్ పోస్టులతో వీటిని కలిపినా మొత్తం 15,068 అవుతాయి. అంటే 3,975 ఖాళీలకు గండిపడింది. విద్యాశాఖ ప్రతిపాదించిన 9,370తోపాటు గత అక్టోబరులో స్కూల్ అసిస్టెంట్లకు హెచ్‌ఎంలుగా పదోన్నతులు ఇవ్వడం వల్ల మరో 450 ఖాళీలు అదనంగా వస్తాయని విద్యాశాఖ అంచనా వేసింది. ఈ లెక్కన 9,820 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఞాష్ట్రంలో 5,089 పోస్టులతో విడుదలైన గత డీఎస్సీ నోటిఫికేషన్‌కు మొత్తం 1.77 లక్షల వరకు దరఖాస్తులు వచ్చాయి. ఎన్నికల కోడ్ కారణంగా నియామక పరీక్షలు ఆగిపోయాయి. అయితే పాత నోటిఫికేషన్ రద్దు చేయకుండా.. పోస్టులను పెంచి, అనుబంధ నోటిఫికేషన్ జారీ చేయాలని అధికారులు ఆలోచిస్తున్నారు. ఇదే క్రమంలో కెజి టూ పిజి వరకు ఉచిత నిర్బంధ విద్యావిధానం అమల్లోకి తీసుకుని రవాలి. కార్పోరేట్ స్కూళ్ల ఫీజలు దోపిడీకి కళ్లె వేయాలి. అప్పుడే విద్యారంగంలో గణనీయమైన మార్పులను చూడగలుగుతాం.

మొదటి పేజీ తరువాయి

# లోక్‌సభ ఎన్నికల్లో విజయం లక్ష్యంగా కాంగ్రెస్ పావులు

మెట్రో పొడిగింపు, ఫార్మా సిటీలను రద్దు చేయమని, వాటిని స్ట్రీమ్‌లైన్ చేసి అందుబాటులోకి తీసుకుని వస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ రెండుకూడా గతంకన్నామిన్నగా ఉంటాయని అన్నారు. ఎంజీబీఎస్ నుంచి పాతబస్తీ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు మెట్రో లైన్ ఉంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం నాడు సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. మెట్రో, ఫార్మాసిటీలను రద్దు చేయడం లేదని.. ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని స్ట్రీమ్‌లైన్ చేస్తున్నామని చెప్పారు. ఎయిర్‌పోర్టుకి గత ప్రభుత్వం ప్రతిపాదించిన రూట్లతో పోలిస్తే ఇప్పుడు దూరం తగ్గుంతుందని అన్నారు. బిహెచ్ఇఎల్ నుంచి ఎయిర్‌పోర్టు వరకు 32 కిలోమీటర్లు వస్తుందన్నారు. నాగోల్ నుంచి ఎల్బీనగర్, ఓవైసీస్ హాస్పిటల్ మీదుగా చాంద్రాయణగుట్ట వద్ద ఎయిర్‌పోర్టు కి వెళ్లే మెట్రోలైన్‌కి లింక్ చేస్తామన్నారు. మియాపూర్ నుంచి అవసరమైతే రామచంద్రపురం వరకు... అవసరమైతే మైండ్ స్పేస్ వరకు ఉన్న మెట్రోని ఫైనాన్సిల్ డిస్ట్రిక్ట్ వరకు పొడిగిస్తాం. గచ్చిబౌలి ఏరియా నుంచి ఎయిర్‌పోర్టుకి మెట్రోకి వెళ్లేవారు దాదాపు ఉండరని చెప్పారు. తాము కొత్తగా ప్రతిపాదిస్తున్న మెట్రో లైన్స్ గత ప్రభుత్వం ప్రతిపాదించిన మొత్తం కంటే తక్కువ అవుతుందని తెలిపారు. ఫార్మాసిటీని అంచలంచలుగా రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రత్యేకంగా క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. జీరో కాలుష్యంతో ఈ క్లస్టర్లు ఏర్పాటు చేస్తామన్నారు. అక్కడి పరిశ్రమల్లో పనిచేసే వాళ్లకి అదే ప్రాంతాల్లో గృహనిర్మాణం కూడా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అక్కడి వాళ్లు ఎవ్వరు కూడా హైదరాబాద్ వరకు రాకుండా అన్ని ఏర్పాట్లు ఉండేటట్లు క్లస్టర్లు ఉంటాయని చెప్పారు. గతంలోని సీఎం క్యాంపు కార్యాలయాన్ని స్టేట్ గెస్ట్ హౌస్‌గా మారుస్తామన్నారు. యువతకు అవసరమైన స్కిల్స్ పెంచేందుకు ప్రత్యేక విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలు కలిగిన ప్రముఖ పారిశ్రామిక వేత్తల ద్వారా ఈ స్కిల్స్‌పై శిక్షణ ఉంటుందన్నారు. సాధారణ డిగ్రీలకు ఉండే అర్హతలన్నీ ఉంటాయని.. స్కిల్స్ అదనంగా ఉంటాయని చెప్పారు. అక్కడ నుంచి బైటకి వెళ్లేవాళ్లకి క్యాంపస్‌లోనే ఎంపిక ఉంటుందన్నారు. విదేశాలకు వెళ్లే యువతకు ఓరియంటేషన్ ఇప్పిస్తామని.. ఆయాదేశాలకు అవసరమైన మ్యాన్ పవర్‌ను ప్రభుత్వం ద్వారా అందిస్తామని చెప్పారు. ఇందువల్ల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తామని చెప్పారు. యువతకు ఆసక్తి కలిగిన విభాగాల్లో శిక్షణ ఇప్పిస్తామని.. చాలా మంది సీనియర్ అధికారులు ప్రావీణ్యం కలిగిన వారికి శిక్షణ ఇప్పించే అవకాశం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే అధికారాన్ని వికేంద్రీకరించామని తెలిపారు. మంత్రులను ఉమ్మడి జిల్లాలకు ఇన్‌చార్జిలుగా బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. 100 బెడ్స్ ఆస్పత్రి ఉన్న చోట నర్సింగ్ కళాశాల ఉంటుందన్నారు. 3వ తేదీన పీసీసీ విస్తృతస్థాయి సమావేశం ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు పదవులు ఇస్తామన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారితో నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామన్నారు. తనకు దగ్గర, బంధువులనో పదవులు ఇచ్చేది ఉండదన్నారు. తాను ఏది చేసినా విస్తృతస్థాయి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పదవులు భర్తీ చేస్తానని చెప్పారు. పార్టీ కోసం పని చేసిన వారికీ పదవులు ఇస్తామన్నారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ భర్తీ చేసిన తర్వాత జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. హైదరాబాద్ కమిషనరేట్లకు కమిషనర్లను నియమించామని వారికీ అవసరమైన మ్యాన్‌పవర్‌ను వాళ్లే ఎంపిక చేసుకుంటారని చెప్పారు. శాఖలకు ప్రతిభ కలిగిన అధిపతులను నియమిస్తానని వాళ్ల పరిధిలో అవసరమైన అధికార్లను నియమించుకుని యంత్రాంగం సక్రమంగా పనిచేసేటట్లు చూసుకోవాలని సూచించారు. అధికార్ల నియామకాల్లో సామాజిక న్యాయం కూడా జరిగేట్లు చూస్తామన్నారు. సంస్కరణలు తీసుకొచ్చే పనిలో ఉన్నట్లు తెలిపారు. తన వద్ద చెప్పేది ఒకటి చేసేది ఒకటి ఉండదన్నారు. జర్నలిస్టులకు సంబంధించి సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని.. ఇప్పటి నుంచి వందరోజుల్లో పరిష్కరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## భారతదేశానికి 2024 కీలకమైనది

### శ్రీవారిని దర్శించుకున్న కిషన్ రెడ్డి

**తిరుమల,జనవరి1(మరో ఉదయం):**

భారతదేశానికి 2024 కీలకమైన ఏడాదని తెలంగాణ భాజపా అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. నూతన సంవత్సరం సందర్భంగా తిరుమల శ్రీవారిని ఆయన సతీసమేతంగా దర్శించుకున్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వైకుంఠ ద్వారా దర్శన అనంతరం ఆలయం వెలుపల కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. 2024లో ప్రపంచవ్యాప్తంగా భారత్ కీలక పాత్ర పోషించనుందన్నారు. ఇజ్రాయెల్-గాజా, రష్యా-ఉక్రెయిన్ వంటి ప్రపంచ దేశాల సమస్యలు ఈ ఏడాదిలో పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. అందులో భారత్ కీలక పాత్ర షోషించనుందని చెప్పారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం ఈ ఏడాదిలోనే జరగనుందని చెప్పారు.



## లీలావతి ఆశ్రమంలో అన్నదానం

**యాడికి,జనవరి 1,మరో ఉదయం :**

యాడికి మండలంలోని రాయల చెరువులోని లీలావతి వృద్ధాశ్రమంలో వృద్దులకు సోమవారం అన్నదానం చేశారు.కిష్టపాడు బసప్ప మొదటి వర్ధంతి సందర్భంగా వృద్దులకు అన్నదానం చేశారని ఆశ్రమ నిర్వహకులు కృష్ణవేణి తెలిపారు.బసప్ప ఆత్మకు శాంతి కలగాలని వృద్దులు దీవించారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



## సిఎం రేవంత్‌ను ఆశీర్వదించిన యాదాద్రి అర్చకులు

**హైదరాబాద్,జనవరి1(మరో ఉదయం):**

నూతన సంవత్సరం సందర్భంగా సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేదపండితులు ఆశీర్వదించారు. యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అర్చకులు వారి ఆశీర్వచనాలు అందించి ప్రసాదాలు అందచేశారు. యాదాద్రి ఆలయ ప్రధాన అర్చకులు, అర్చక బృందం ఇందులో ఉన్నారు. దేవాదాయశాఖ మంత్రి కొండాసురేఖ కూడా ఉన్నారు.




## బొంబాయికి ఘన సత్కారం

**యాడికి, జనవరి 1, మరో ఉదయం :**

యాడికి పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయములో 2024 న్యూఇయర్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు ఎంపీపీ ఉమాదేవి కి, మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు కి , ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాలువ,పూలమాలలతో సత్కరించారు.అనంతరం గుడిపాడు, పిన్నేపల్లి, ఉప్పలపాడు గ్రామస్థులు తెచ్చిన కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



## అయోధ్య శ్రీరాముని అక్షింతలు ఇంటింటికి పంపిణీ

**యాడికి, జనవరి 1 , మరో ఉదయం :**

యాడికి పట్టణంలో చౌడేశ్వరి కాలనీ , చెన్నకేశవ కాలనీ లో సోమవారం శ్రీరాముని అక్షింతలు పంపిణీ కార్యక్రమంను ఇంటింటికి నిర్వహించారు. రామభక్తులు ఇంటింటా తిరిగి పసుపు కుంకుమ, అక్షింతలు అందచేశారు. ఈ కార్యక్రమంలో రామదండు చౌడేశ్వరి కాలనీ వాసులు , బోనాల తిరుపతయ్య, బోనాల కొండయ్య , జగదీష్, బద్రీనాథ్ , పవన్, మహిళలు పాల్గొన్నారు.



మార్పు కోసం ... మరో ఉదయం

# కొత్త సంవత్సరంతో ఆలయాల్లో రద్దీ

## యాదాద్రి తదితర ఆలయాలకు పోటెత్తిన భక్తులు

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న తమిళిసై

హైదరాబాద్,జనవరి1(మరో ఉదయం)

నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్రంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. యాదగిరిగుట్ట, వేములవాడ, భద్రాచలం, భద్రకాళి టెంపుల్, బాసరతోపాటు హైదరాబాద్‌లోని బిర్లా టెంపుల్, చిలుకూరు బాలాజీ ఆలయం, దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా ఆలయం సహా పలు క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. దీంతో స్వామివారి దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. ప్రత్యేక దర్శనానికి 2 గంటలు పడుతున్నది. ఇక వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. సోమవారం అందునా కొత్త ఏడాది తొలిరోజు కావడంతోపాటు మేడారం జాతరకు ముందుగా రాజన్నను దర్శించుకోవడానికి భక్తులు తరలివస్తున్నారు. దీంతో గర్భగుడిలో ఆర్జిత సేవలను అధికారులు రద్దుచేశారు. గుండంలో స్నానాలు ఆచరించిన భక్తులు.. స్వామివారికి కోడె మొక్కులను చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇక వరంగల్‌లోని శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో భక్తుల కోలాహలం నెలకొన్నది. అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు చేసారు.కొత్త ఏడాది సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు కలియుగదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహా పలువురు సోమవారం ఉదయం శ్రీవారి సేవలో పాల్గొన్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ప్రముఖులకు తితిదే అధికారులు స్వాగతం



పలికి స్వామివారి దర్శన ఏర్పాట్లు కల్పించారు. అనంతరం రంగనాయకుల మండపంలో స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మరోవైపు నూతన సంవత్సరం నాడు తిరుమలకు భక్తులు పోటెత్తారు. వేల సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు తరలివచ్చారు. దీంతో తిరుమల మాడవీధులన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. వెంకటేశ్వర

# న్యూ ఇయర్‌లో ఇస్రో మరో ఘనత

## పీఎస్ఎల్వీ-సీ58 రాకెట్ ప్రయోగం విజయవంతం

## ఆదిత్య మిషన్ సక్సెస్‌గా సాగుతోందన్న ఇస్రో ఛైర్మన్

శ్రీహరికోట,జనవరి1(మరో ఉదయం):



భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికింది. అంతరిక్ష ప్రయోగాల్లో అత్యంత క్లిష్టమైన కృష్ణ బిలాల అంటే బ్లాక్‌హోల్ అధ్యయనమే లక్ష్యంగా పీఎస్ఎల్వీ-సీ58 రాకెట్‌ను ప్రయోగించింది. ఏపీలోని శ్రీహరికోటలో ఉన్న సతీశ్‌ధావన్ రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి నిప్పులుచిమ్ముతూ రోదసీలోకి దూసుకెళ్లిన వాహకనౌక 21.5 నిమిషాల్లో నిర్దేశిత కక్ష్యలోకి అత్యాధునిక ఎక్స్‌పోశాట్ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనుంది. దీంతోపాటు మరో పది ఉపగ్రహాలను నింగిలోకి మోసుకెళ్తున్నది. ఖగోళ శాస్త్రంలో సరికొత్త చరిత్రకు ఇస్రో నాంది పలుకబోతున్నది. ఇది భారత్ తొలి పొలారిమెట్రీ మిషన్ కాగా.. ప్రపంచంలో రెండోది. ఇంతకు ముందు ఈ తరహా మిషన్ అమెరికా చేపట్టింది. సవాళ్లతో కూడుకున్న పల్సర్‌లు, బ్లాక్‌హోల్ ఎక్స్ రే బైనరీలు, యాక్టివ్ గెలాక్సీ న్యూక్లియోలు, న్యూట్రాన్ స్టార్స్, నాన్ థర్మల్ సూపర్ నోవా అవశేషాలతో సహా విశ్వంలో గుర్తించబడిన 50 ప్రకాశవంతమైన మూలాలను ఎక్స్‌పోశాట్ అధ్యయనం చేయనున్నది. ఈ ఉపగ్రహాన్ని 500-700 కిలోమీటర్ల దూరంలో వృత్తాకార దిగువ భూ కక్ష్యలో ప్రవేశపెడుతారు. ఐదేండ్లపాటు సేవలందించనున్న ఎక్స్‌పోశాట్‌లో రెండు పేలోడ్స్ ఉన్నాయి. పొలీఎక్స్ (ఎక్స్-కిరణాలలో పొలారిమీటర్ పరికరం), ఎక్స్-రే స్పెక్ట్రోస్కోపీ, టైమింగ్ (ఎక్స్‌పెక్ట్-ఎక్స్‌స్‌పీఈసీటీ)ను అమర్చారు. పొలీఎక్స్‌ను రామన్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తయారు చేయగా, ఎక్స్‌పెక్ట్‌ను యూఆర్ రావు శాటిలైట్ సెంటర్‌కు చెందిన స్పేస్ ఆస్ట్రానమీ గ్రూప్ రూపొందించింది. ఖగోళ వస్తువులు, తోకచుకుల నుంచి సుదూర గెలాక్సీల వరకు సమాచారాన్ని ఎక్స్‌పోశాట్ సేకరించనున్నది. ఇకపోతే ఆదిత్య ఎల్1 మిషన్ సక్సెఫుల్‌గా సాగుతోందని ఇస్రో చీఫ్ సోమనాథ్ తెలిపారు. నిర్దేశిత ఎల్ 1 పాయింట్ వద్దకు ఆదిత్య ఉపగ్రహం జనవరి ఆరో తేదీన చేరుకోనున్నట్లు ఇస్రో చీఫ్ వెల్లడించారు. ఇవాళ పీఎస్ఎల్వీ సీ58 ఎక్స్‌పోశాట్ మిషన్ ప్రయోగం తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఎక్స్‌పోశాట్ ద్వారా కృష్ణ బిల్వాల అధ్యయనం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఎక్స్ రే పోలారిమెట్రీ మిషన్ విశిష్టమైందని, ఈ మిషన్ అందించే డేటాను అధ్యయనం చేసేందుకు సుమారు 100 మంది శాస్త్రవేత్తలను కూడా రిక్రూట్ చేస్తున్నట్లు ఇస్రో చీఫ్ తెలిపారు. బ్లాక్ హోల్స్ గురించి ఆ శాస్త్రవేత్తలు ప్రత్యేకంగా స్టడీ చేయనున్నట్లు చెప్పారు.

# గవర్నర్‌కు శుభాకాంక్షలు తెలిపిన సీఎం, మంత్రులు

హైదాబాద్,జనవరి1(మరో ఉదయం):

రాజ్ భవన్‌లో గవర్నర్ తమిళిసైకి సీఎం రేవంత్ రెడ్డి న్యూ ఇయర్ విషెస్ చెప్పారు. రాజ్ భవన్ లో నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి హాజరైన రేవంత్ గవర్నర్ దంపుతలకు పుష్పగుచ్చం ఇచ్చి విషెస్ చెప్పారు. సీఎంగా రేవంత్ రాజ్ భవన్ కు వెళ్లడం ఇదే తొలిసారి. రేవంత్ వెంట మంత్రులు కొండా సురేఖ, సీతక్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ ఉన్నారు. అంతకుముందు సెక్రటేరియట్ లో కొత్త ఏడాది హంగామా కనిపించింది. సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విషెస్ చెప్పారు మంత్రులు. మంత్రి సీతక్క రేవంత్ ను కలిసి విషెస్ చెప్పారు. ఇందిరాగాంధీ ఫోటోను రేవంత్ కు బహుమతిగా ఇచ్చారు. అధికారులు, మినిస్టర్స్, పరస్పరం న్యూఇయర్ విషెస్ చెప్పుకున్నారు. మరోవైపు సీఎంను కలిసేందుకు జనం క్యూకట్టారు. సెక్రటేరియట్ చుట్టూ సీఎం రేవంత్ కటౌట్స్ ఏర్పాటు చేశారు.

# అన్నిరంగాల్లో జగన్ విఫలం: కేశినేని

విజయవాడ,జనవరి1(మరో ఉదయం):

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4యేళ్ల 9నెలలు అయ్యిందని.. ఈ సమయంలో అన్ని రంగాల్లోనూ సీఎం జగన్ పూర్తిగా విఫలమయ్యారని ఎంపీ కేశినేని నాని అన్నారు. నేడు ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నాయకులు, ఎమ్మెల్యేలే జగన్ పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. ఈ ప్రభుత్వంపై ప్రజలు కూడా ఆగ్రహంతో ఉన్నారన్నారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని... ఎటువంటి సందేహమూ లేదన్నారు. విజయవాడ పార్లమెంట్‌లో ఉన్న 16లక్షల మంది ఓటర్లు తనతో ఉన్నారని.. తాను కూడా వాళ్లతో ఉంటానని కేశినేని నాని అన్నారు.





# జపాన్‌లో తీవ్ర భూకంపం

## రిక్టర్ స్కేలుపై 7.6గా నమోదు - సునామీ హెచ్చరికలు జారీ

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

టోక్యో,జనవరి1(మరో ఉదయం):

నూతన సంవత్సరం 2024 మొదటి రోజున జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.6 నమోదయింది. సోమవారం ఉత్తర మధ్య జపాన్‌లో సంభవించినట్టుగా అంతర్జాతీయ మీడియా రిపోర్టులు పేర్కొంటున్నాయి. పశ్చిమ ప్రాంతాల్లో వరుసగా బలమైన భూ ప్రకంపనలు వచ్చాయని వెల్లడించాయి. నీగాటా, టొయామా పరిధిలోని తీర ప్రాంతాల్లో సునామీ వచ్చే అవకాశం ఉందని జపాన్ వాతావరణ సంస్థ ఇషికావా హెచ్చరించింది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 4:10 గంటల సమయంలో ఈ తీవ్ర భూకంపం సంభవించింది. దీంతో జపాన్ పశ్చిమ తీర ప్రాంతంలో సముద్రం అల్లకల్లోలంగా మారిపోయింది. హై స్పీడ్ ట్రైన్లను జపాన్ ప్రభుత్వం నిలిపి వేసింది. తీవ్ర భూకంపం నేపథ్యంలో అణు విద్యుత్ ప్లాంట్లలో తనిఖీలు చేయనున్నామని హకురికి ఎలక్ట్రిక్ పవర్ తెలిపింది. సునామీ హెచ్చరికల నేపథ్యంలో సముద్రపు అలలు 5 మీటర్ల ఎత్తులో ఎగసిపడే అవకాశం ఉందని వాతావరణ సంస్థ 'ఇషికావా' అప్రమత్తం చేసింది. ప్రజలు వీలైనంత త్వరగా ఎత్తైన ప్రాంతం లేదా సమీపంలోని భవనాలపైకి ఎక్కాలని కోరింది. వాజిమా సిటీ తీరంలో అలలు ఒక మీటర్ కంటే ఎక్కువ ఎత్తులో ఎగసిపడినట్టు స్థానిక మీడియా 'ఎన్‌హెచ్‌కే టీవీ' పేర్కొంది. కాగా ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు. ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారం అందాల్సి ఉంది. 2011లో జపాన్‌లో భారీ భూకంపంతో సునామీ వచ్చింది. అనేక పట్టణాలుగా దెబ్బతిన్నాయి. ఫుకుషిమా అణు కేంద్రం కూడా దెబ్బతిన్న విషయం తెలిసిందే. న్యూఇయర్ సెలబ్రేషన్స్ లో ఉన్న జపాన్ దేశానికి షాక్.. అత్యంత భారీ భూ కంపం వచ్చింది. రిక్టర్ స్కేల్ పై 7.5 తీవ్రతగా నమోదైంది. కొత్త సంవత్సరానికి గ్రాండ్ వెల్ కమ్ చెప్పే సమయంలో.. తెల్లవారుతూనే జపాన్ ప్రజలు బ్యాడ్ న్యూస్ విన్నారు. ఇషికావా కేంద్రంగా ఈ భూకంప కేంద్రం ఉన్నట్లు జపాన్ వాతావరణ శాఖ ప్రకటించింది. నీగాటా, టొయామా, యమగటా, ఫుకుమా, హ్యోగో, ప్రిఫెక్చర్ తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు ఇవ్వటంతోపాటు.. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. అదే విధంగా అలలు 5 మీటర్ల కంటే ఎత్తులో ఎగసిపడే అవకాశాలు ఉన్నాయని.. ప్రజలు అందరూ సముద్రం నుంచి దూరంగా వెళ్లాలని సూచించింది. గతంలో సునామీలు విరుచుకుపడినప్పుడు కూడా 7.5 తీవ్రతతలోనే భూకంపాలు వచ్చాయి. దీంతో జపాన్ దేశం వణికిపోతుంది. భూకంపం సముద్రంలో రావటంతో.. సునామీ వల్ల ఎలాంటి ఉపద్రవం ముంచుకొస్తుందో అనే భయం వెంటాడుతుంది.సునామీ అలలు తీరానికి రావటానికి కొంత సమయం పట్టే అవకాశం ఉంది అంటున్నారు అధికారులు. ఈలోపు తీర ప్రాంత ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది.న్యూఇయర్ వేడుకలు చాలా వరకు సముద్ర తీరాల్లో ఏర్పాటు చేశారు. జనం కూడా ఎక్కువగా ఆయా ప్రాంతాలకు తరలి వచ్చారు. ఈ క్రమంలోనే అధికారులు అప్రమత్తం అయ్యారు.



# ఘనంగా బైక్ ర్యాలీ చేసిన తెదేపా

## ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభం









యాడికి ,జనవరి 1,ప్రజాకోట :

యాడికి పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి తెలుగుదేశం నాయకులు అభిమానులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా యాడికి మండల కేంద్రానికి అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు నాయకులు తరలి రావడంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. నూతన సంవత్సర సందర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ 2024 సంవత్సరంలో టిడిపి విజయం సాధించి అధికారంలోకి వస్తుందని, దీని కొరకు ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు విభేదాలు వీడి కష్టించి పనిచేయాలన్నారు. అనంతరం క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి తన తండ్రి జ్ఞాపకార్థం నిర్వహించు సిఏఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని రిబ్బన్ కత్తిరించి చవ్వా గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మండల వ్యాప్తంగా వందలాదిగా వచ్చిన టిడిపి నాయకులు కార్యకర్తల తో తాడిపత్రి జెసి నివాసం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. తాడిపత్రిలో జేసీ దివాకర్ రెడ్డి, జెసి ప్రభాకర్ రెడ్డి, జెసి అస్మిత్ రెడ్డి, లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మాజీ ఎంపీటీసీ దడియాల ఆది, స్టేట్ రైతు సంఘం కార్యదర్శి నాగముని రెడ్డి, రవికుమార్ రెడ్డి, పరిమి చరన్, రాజప్ప, రాజశేఖర్, తాంద్ర విక్రం, మధురాజు, బొట్టు శేఖర్, లక్ష్మణ్, శరభారెడ్డి, భయపు రెడ్డి, శ్రీహరి, హరినాథ్ రెడ్డి, చలమారెడ్డి, సుధాకర్ నాయుడు, సుబ్బారెడ్డి, రాజారెడ్డి, మోపిరెడ్డి, రఘు రాజా, గంగాధర్, గంగరాజు, రామకృష్ణ, రామంజి, నాగేశ్వర్, దివాకర్ రెడ్డి, రాజారెడ్డి, రాము నాయక్, జయ నాయక్, రజక శేఖర్, మెకానిక్ బాబు, నీలకంతారెడ్డి, మనోహర్ చౌదరి, కిట్టు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మనో ఉదయం

# చిరంజీవి తాజా చిత్రం

## రానా ఔట్..కునాల్ కపూర్ ఇన్

మెగాస్టార్ చిరంజీవి 'బింబిసార' సినిమా దర్శకుడు మల్లిడి వశిష్టతో ఒక ఫాంటసీ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ కూడా మొదలై, చాలా సన్నివేశాల చిత్రీకరణ కూడా జరుగుతోంది. అయితే ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభించే ముందు ఈ సినిమాలో రానా దగ్గుబాటి విలన్ గా చేస్తున్నారని ప్రచారం సాగింది.

ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం రానా దగ్గుబాటి ఈ సినిమా నుండి తప్పుకున్నారని తెలుస్తోంది. ఎందుకంటే ఈ సినిమా ఫాంటసీ మూవీ అవటం, ఇందులో రానా వెయ్యబోయే పాత్ర అతను ముందు ముందు చెయ్యబోయే హిరణ్యకశిపుడి పాత్రతో పోలి ఉండటం అందుకు కారణం అని అంటున్నారు. ఈ రెండు పాత్రలు ఒకే విధంగా కనిపిస్తాయని రానా అనుకోవటంతో చిరంజీవి సినిమా నుండి రానా తప్పుకున్నారని పరిశ్రమలో ఒక టాక్ నడుస్తోంది. రానా తప్పుకోవడంతో చిత్ర నిర్వాహకులు వెంటనే అతనికి బదులు హిందీ నటుడు కునాల్ కపూర్ ని తీసుకున్నారని తెలిసింది. కునాల్ కపూర్ ఎక్కువ తెలుగు సినిమాలు చెయ్యలేదు, ఇంతకు ముందు నాగార్జున నాని లు నటించిన 'దేవదాస్' సినిమాలో ఒక పాత్ర చేసాడు. అంతే తరువాత ఇప్పుడు ఈ చిరంజీవి సినిమాలో నటిస్తున్నారు. రానా బదులుగా ఈ సినిమాలోకి వచ్చిన కునాల్ కపూర్ ఈ సినిమా కోసం షూటింగ్ కూడా మొదలెట్టేసాడు అని తెలుస్తోంది. కొన్ని రోజుల క్రితం అన్నపూర్ణ స్టూడియోలో ఈ సినిమా చిత్రీకరణలో కునాల్ కపూర్ పాల్గొన్నట్టుగా తెలుస్తోంది. ఇతను ఈ సినిమాలో విలన్ గా చేస్తున్నారు. ఈ సినిమాని యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్నారు, ఎంఎం కీరవాణి సంగీత దర్శకుడు.






# గీతాంజలి మళ్లీ వచ్చింది..లో అంజలి



అంజలి టైటిల్ పాత్రలో నటిస్తోన్న హారర్ కామెడీ మూవీ 'గీతాంజలి మళ్ళీ వచ్చింది'. మలయాళ నటుడు రాహుల్ మాధవ్ ఈ చిత్రంతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నారు. కోన వెంకట్ సమర్పణలో ఈ సీక్వెల్‌ను ఎంవీవీ సినిమా, కోన ఫిల్మ్ కార్పొరేషన్ సంస్థలపై ఎంవీవీ సత్యనారాయణ, జీవీ నిర్మిస్తున్నారు. అంజలి నటిస్తోన్న 50వ సినిమా ఇది. హారర్ కామెడీ జోనర్ లో ట్రెండ్ సెట్ చేసిన గీతాంజలి సినిమాకు సీక్వెల్ ఇది. షూటింగ్ శరవేగంగా పూర్తవుతుంది. కొత్త ఏడాది 2024 ప్రారంభం సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేస్తూ మేకర్స్ ఈ సినిమా నుంచి స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. పాడుబడ్డ భవంతిలో నాట్య కళాకారిణి లుక్‌లో అంజలి కనిపిస్తోంది. ఓ వైపు అంజలి లుక్.. మరో వైపు భవంతి బ్యాక్ డ్రాప్ చూస్తుంటే సరికొత్త కథ, కథనంతో 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' ఈ ఏడాది ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమైందని తెలుస్తోంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతోన్న 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' చిత్రాన్ని మేకర్స్ తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. 'గీతాంజలి' సినిమా ఎక్కడ ముగిసిందో అక్కడి నుంచే సీక్వెల్ స్టార్ట్ అవుతుంది. ఇంకా ఈ సినిమాలో శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేష్, షకలక శంకర్‌లతో పాటు ఈ సీక్వెల్‌లో సత్య, సునీల్, రవిశంకర్, శ్రీకాంత్ అయ్యంగార్ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటి వరకు వచ్చిన హారర్ కామెడీ చిత్రాలన్నీ ఒక ఎత్తైతే 'గీతాంజలి మళ్లీ వచ్చింది'లో హారర్ కామెడీ వాటన్నింటినీ మించేలా ఉంటుంది.

# దేవర నుంచి ఎన్టీఆర్ లుక్స్

ఎన్టీఆర్ హీరోగా,జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న 'దేవర'చిత్రం అప్‌డేట్ గురించి ప్రేక్షకులు, అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. కొత్త సంవత్సరం వచ్చిన వేళ టీజర్, గ్లింప్ ఏదైనా వదులుతారేమో అని ఎదురుచూశారు. కానీ ఎన్టీఆర్ కొత్త లుక్‌తో కూడిన పోస్టర్‌ను విడుదల చేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. దాంతో అభిమానులకు ఓ శుభవార్త కూడా చెప్పారు. ఈ నెల 8న పవర్‌ఫుల్ గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఎలక్ట్రిఫైయింగ్ దేవర ఈయర్' అంటూ ఎనిమిదో తేదిన సాలిడ్ గ్లింప్స్ రాబోతోంది అని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. పడవ మీద రౌద్రంగా చూస్తూ నిల్చున ఎన్టీఆర్ లుక్ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఈ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది.

ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తోంది. ఆమెకిది తెలుగులో తొలి చిత్రం. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధా ఆర్ట్స్ పతాకంపై సుధాకర్ మిక్కిలినేని, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్నారు.




# టిల్లు-2 పోస్టర్ విడుదల

టాలీవుడ్ యాక్టర్ సిద్దు జొన్నలగడ్డ టైటిల్ రోల్‌లో నటిస్తున్న సీక్వెల్ ప్రాజెక్ట్ టిల్లు 2. డీజే టిల్లు ఫేం మల్లిక్‌రామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ కథనాయికగా నటిస్తోంది. ఈ మూవీని సితార ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన ఫన్ ట్రాక్ వీడియోతోపాటు ఫస్ట్ సింగిల్ టికెటే కొనకుండా పాటకు మంచి స్పందన వస్తోంది.ఇదిలా ఉంటే.. న్యూ ఇయర్ కానుకగా ఈ మూవీ నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. ఈ పోస్టర్‌లో బెడ్‌పై టిల్లు ఉండగా.. తన ఒడిలో కూర్చొని అనుపమ ఇచ్చే లుక్ అభిమానులు మతి పోగొడుతుంది. ఇక ఈ లుక్‌లో అనుపమ టూ హాట్‌గా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.




# గతేడాది నాకెంతో ప్రత్యేకం

## : అల్లు అర్జున్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు గడిచిన ఏడాది ఎంతో ప్రత్యేకం. 'పుష్ప' మాస్ మసాలా చిత్రంలో ఉత్తమ నటనకుగానూ ఉత్తమ నటుడిగా జాతీయ పురస్కారం అందుకున్నారు. తెలుగు సినిమా చరిత్రలో ఇప్పటి దాకా ఎవరూ సాధించలేని ఘనతను అల్లు అర్జున్ సాధించి చరిత్ర సృష్టించారు. ఈ మేరకు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆయన ఓ ట్వీట్ చేశారు. గత ఏడాది తాను ఎన్నో ముఖ్యమైన పాఠాలు నేర్చుకున్నానని పేర్కొన్నారు. అభిమానులు అందరికీ న్యూ ఇయర్ విషెస్ చెబుతూ.. 2023 అందించిన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 'పలు విధాలుగా 2023 నాకెంతో ప్రత్యేకం. గడిచిన ఏడాది నా ప్రయాణంలో భాగమైన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. కృతజ్ఞతతో ఈ ఏడాదికి వీడ్కోలు పలుకుతున్నా' అని ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం.. 'పుష్ప 2'తో బిజీగా ఉన్నారు బన్నీ. ప్రేక్షకుల అంచనాలను

అందుకునేలా దర్శకుడు సుకుమార్ 'పుష్ప2'ను రూపొందిస్తున్నారు. జాతర నేపథ్యంలో వచ్చే సన్నివేశంలో అల్లు అర్జున్ గంగమ్మ తల్లిగా కనిపించడం సినిమాకే హైలైట్‌గా ఉంటుందని సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ అభిమానుల్లో ఆసక్తి రేకెత్తించారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. ఈ ఏడాది ఆగస్టు 15న పుష్ప -2 విడుదల కానుంది.

